ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 10.11.2026 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రపంచ రోగనిరోధక దినోత్సవం సందర్భంగా ప్రతి శిశువు, గర్భిణీ స్త్రీల రక్షణకు తమ ప్రభుత్వం నిబద్ధతతో వుందని కేంద్ర ఆరోగ్య మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా తెలిపారు.

2. దేశ ఖనిజ వనరుల సర్వే, అన్వేషణలో జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా కీలక పాత్ర పోషిస్తోందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు.

3. నీటి నిర్వహణలో భారత్ తీసుకుంటున్న చొరవ అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఆదర్శమని ప్రపంచ బ్యాంకు డైరెక్టర్ సరోజ్ కుమార్ ఝా ప్రశంసించారు.

4. ఐదు మ్యాచ్‌ల వన్డే క్రికెట్ సిరీస్‌లో భాగంగా హామిల్టన్‌లో భారత్ ,న్యూజిలాండ్ జట్ల మధ్య జరగాల్సిన మూడో వన్డే మ్యాచ్ వర్షం కారణంగా రద్దయ్యింది.

PM- VP-GOVARDHAN PUJA

గోవర్ధన పూజ పర్వదినం సందర్భంగా ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. శ్రీకృష్ణ భగవానుని ఆశీస్సులతో ప్రతి ఇంటా సంతోషం, శాంతి, శ్రేయస్సు ,సానుకూలత వెల్లివిరియాలని ఉపరాష్ట్రపతి ప్రార్థించారు .ఈ పవిత్రమైన పండుగ ప్రతి ఒక్కరి జీవితంలో కొత్త శక్తిని, ఉత్సాహాన్ని నింపాలని, అలాగే అందరికీ మరింత ఆనందం, అదృష్టం , ఐశ్వర్యం కలగాలని సోషల్ మీడియా వేదికగా మోదీ ఆకాంక్షించారు.

NSD

VP PM-GUJARATI NEW YEAR

గుజరాతీ నూతన సంవత్సరం సందర్భంగా ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ నూతన సంవత్సరం ప్రతి ఇంట్లోనూ సంతోషం, మంచి ఆరోగ్యం, శాంతి , సమృద్ధిని తీసుకురావాలని ఉపరాష్ట్రపతి ఆకాంక్షించారు. ఈ నూతన ప్రారంభం ప్రతి ఒక్కరి జీవితం ఆరోగ్యం, ఉత్సాహం , ఉల్లాసంతో నిండి ఉండాలని , సుఖసంతోషాలు, శాంతి, శ్రేయస్సు . సంక్షేమానికి సంబంధించిన కొత్త ఆశలను తీసుకురావాలని మోదీ ఆకాంక్షించారు.

NSD

NADDA-IMMUNIZATION DAY

ప్రపంచ రోగనిరోధక దినోత్సవం సందర్భంగా, ప్రతి శిశువు, గర్భిణీ స్త్రీలను రక్షించడానికి తమ ప్రభుత్వం నిబద్ధతతో వుందని కేంద్ర ఆరోగ్య మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా తెలిపారు. పోలియో ,మాతా శిశు సంబంధిత ధనుర్వాతాన్ని నిర్మూలించడంలో భారత సాధించిన విజయాలు నిరంతర రోగనిరోధక ప్రయత్నాల ప్రభావాన్ని ప్రతిబింబిస్తాయని మంత్రి సోషల్ మీడియా పోస్ట్‌లో,పేర్కొన్నారు. UIP, U-WIN డిజిటల్ ప్లాట్‌ఫారమ్ , మిషన్ ఇంద్రధనుష్ ప్రచారాల వంటి కార్యక్రమాలు ప్రాణాలను రక్షించే టీకాల లభ్యతను విస్తరింపజేస్తున్నాయని, ప్రతి మోతాదు ముఖ్యమని నడ్డా తెలిపారు.

NSD

కిషన్ రెడ్డి

తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్‌లోని నాగోల్ - బండ్లగూడలో ఉన్న జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌లో నూతన ఆధునిక సదుపాయాలను కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి ప్రారంభించారు. స్థానిక ఎంపీ ఈటల రాజేందర్ తో కలసి ఆయన నూతనంగా నిర్మించిన ఇంటర్నేషనల్ హాస్టల్, అడ్వాన్స్‌డ్ జియోఫిజికల్ డేటా ప్రాసెసింగ్ ల్యాబ్, కర్మయోగి డిజిటల్ స్టూడియోలను ప్రారంభించి పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ.. గత 176 సంవత్సరాలుగా దేశ ఖనిజ వనరుల సర్వే, అన్వేషణలో GSI కీలక

పాత్ర పోషిస్తోందని కొనియాడారు. అంతర్జాతీయ విద్యార్థులకు, ఇతర దేశాల ప్రతినిధులకు ఉన్నత ప్రమాణాలతో కూడిన శిక్షణను ఇక్కడ అందిస్తున్నామని తెలిపారు.

బైట్ – కిషన్ రెడ్డి

DESK

INDIA-WORLD BANK

నీటి నిర్వహణలో భారత్ తీసుకుంటున్న చొరవ అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఆదర్శమని ప్రపంచ బ్యాంకు డైరెక్టర్ సరోజ్ కుమార్ ఝా ప్రశంసించారు. 2026 ఐక్యరాజ్యసమితి జల సదస్సును పురస్కరించుకుని మాట్లాడుతూ.. జలజీవన్ మిషన్, నమామి గంగే, స్వచ్ఛ భారత్ మిషన్ వంటి పథకాలను కొనియాడారు. కేవలం ఏడు సంవత్సరాల కంటే తక్కువ వ్యవధిలోనే జలజీవన్ మిషన్ ద్వారా 80 కోట్ల మంది ప్రజలకు మెరుగైన తాగునీటి సౌకర్యం అందించారని తెలిపారు.

అలాగే, గంగా నది ప్రక్షాళన కోసం చేపట్టిన చర్యలను, సుమారు 900 ఆనకట్టల భద్రతను పటిష్టం చేయడంలో సాధించిన ప్రగతిని ప్రశంసించారు. అబుదాబిలో డిసెంబర్ 8 నుంచి 10 వరకు జరగనున్న ఈ సదస్సులో భారతదేశం తన అనుభవాలను ప్రపంచ దేశాలతో పంచుకోవాలని సరోజ్ కుమార్ ఝా విజ్ఞప్తి చేశారు. దేశంలో సాగునీటి సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల జీవన ప్రమాణాలు గణనీయంగా మెరుగయ్యాయని ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. భారతదేశ జల విప్లవం భవిష్యత్తులో ఇతర దేశాలకు దిశానిర్దేశం చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

NSD

HAJ AGREEMENT

భారత్, సౌదీ అరేబియా దేశాలు 2027 సంవత్సరానికి సంబంధించిన ద్వైపాక్షిక హజ్ ఒప్పందంపై సంతకం చేశాయని కేంద్ర మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలిపింది. . ఈ ఒప్పందం ప్రకారం, ఈ ఏడాది 1 లక్షా 75 వేల 25 మంది భారతీయులు వార్షిక హజ్ యాత్ర చేసేందుకు అనుమతి లభించిందని . సౌదీ అరేబియా వెళ్లిన కేంద్ర మైనారిటీ వ్యవహారాల మంత్రి

కిరణ్ రిజిజు, జెడ్డాలో సౌదీ హజ్ , ఉమ్రా మంత్రి తఫ్ఫీక్ బిన్ ఫౌజాన్ అల్ రబియాతో ద్వైపాక్షిక సమావేశం నిర్వహించి ఈ ఒప్పందంపై సంతకాలు చేశారని ఆ శాఖ తెలిపింది..

ఈ సమావేశంలో హజ్-2027 ఏర్పాట్లను మంత్రులు సమీక్షించి . రవాణా ,వసతి ఏర్పాట్లను పటిష్టం చేయడంపై చర్చలు జరిపారని, భారతీయ హజ్ యాత్రికులకు సురక్షితమైన, సాఫీగా సాగే సౌకర్యవంతమైన యాత్రను అందించేందుకు తాము కట్టుబడి ఉన్నామని తెలిపినఫది.. పవిత్ర స్థలాలలో వసతులు పరిమితంగా ఉండటం వల్ల మక్కాను సందర్శించే యాత్రికుల సంఖ్యను నియంత్రించడానికి సౌదీ అరేబియా ప్రతి దేశానికి వార్షిక హజ్ కోటాలను కేటాయిస్తుంది. యాత్రికుల సంక్షేమం కోసం ఉమ్మడి కార్యాచరణతో ముందుకు వెళ్లాలని ఇరు దేశాల మంత్రులు నిర్ణయించారు.

NSD

GANGOTRI DHAM

ఉత్తరాఖండ్‌లోని ఉత్తరకాశీ జిల్లాలో ఉన్న గంగోత్రి ధామ్ తలుపులు అన్నాకూట్ పండుగ సందర్భంగా ఈరోజు మధ్యాహ్నం 12 గంటల 05 నిమిషాల కు మూసివేసారు.. ఆ తర్వాత, భక్తుల సమక్షంలో , ఆర్మీ బ్యాండ్ వాయిద్యాల నడుమ గంగాదేవి ఉత్సవ విగ్రహాన్ని మోసుకెళ్లే పల్లకీ ఊరేగింపుగా ముఖ్బా గ్రామానికి బయలుదేరుతుంది.

ఈ ముగింపు వేడుకకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు జిల్లా కలెక్టర్ ప్రశాంత్ ఆర్య తెలిపారు. మార్కండేయ అన్నపూర్ణ ఆలయంలో రాత్రి బస చేసిన అనంతరం, భాయ్ దూజ్ రోజున గంగాదేవి పల్లకీ ఆమె శీతాకాల నివాసమైన ముఖ్బాకు చేరుకుంటుందని పంచ్ మందిర్ కమిటీ కన్వీనర్ సతీష్ సేమ్వాల్ వెల్లడించారు. భక్తులు వచ్చే ఆరు నెలల పాటు ముఖ్బాలో గంగాదేవిని దర్శించుకుని పూజలు చేయవచ్చన్నారు .

మరోవైపు, కేదార్‌నాథ్, యమునోత్రి ధామ్‌ల ద్వారాలు రేపు భాయ్ దూజ్ పర్వదినం సందర్భంగా మూసివేయనున్నారు. అలాగే బద్రీనాథ్ ధామ్ నవంబర్ 16న మూసివేయబడుతుంది. శీతాకాలంలో ఈ పుణ్యక్షేత్రాలు మూసివేసే సమయంలో వేలాది మంది

భక్తులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఈ సంప్రదాయం శతాబ్దాలుగా కొనసాగుతూ వస్తోంది.

NSD

WB- ZERO TOLERANCE

పశ్చిమ బెంగాల్‌లో మహిళలు , పిల్లలపై జరిగే అత్యాచారాలు, హత్యలు , ఇతర నేరాల పట్ల తమ ప్రభుత్వం జీరో టాలరెన్స్ విధానాన్ని అవలంబిస్తుందని ముఖ్యమంత్రి సువేందు అధికారి స్పష్టం చేశారు. ఉన్నతాధికారుల అనుమతి కోసం ఎదురుచూడకుండా, నేరస్థులపై కఠిన చర్యలు తీసుకునేందుకు పోలీసులకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చినట్లు తెలిపారు.

ఉత్తర దినాజ్‌పూర్ జిల్లాలోని రాయ్‌గంజ్ సమీపంలో బెంగాల్-బీహార్ సరిహద్దులో 12 ఏళ్ల బాలికపై అత్యాచారం, హత్య కేసులో జరిగిన కాల్పుల్లో నిందితుడు మృతి పై స్పందిస్తూ, మహిళలపై జరిగే నేరాల విషయంలో ఎలాంటి రాజీ పడేది లేదని ముఖ్యమంత్రి చెప్పారు. పోలీసులు దాడికి గురైనప్పుడు ఆత్మరక్షణ కోసం ఎదురుకాల్పులు జరిపే హక్కు వారికి ఉందని సమర్థించారు. మరోవైపు, ఎన్‌కౌంటర్ జరిగిన పరిస్థితులపై ప్రతిపక్షాలు అనుమానాలు వ్యక్తం చేస్తూ ఈ ఘటనపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నాయి.

NSD

---

talks with Russia and Ukraine

ఉక్రెయిన్ సంక్షోభాన్ని ముగించేందుకు అమెరికా, ఉక్రెయిన్ , రష్యా దేశాల మధ్య అబుదాబిలో నేటి నుంచి రెండు రోజుల పాటు చర్చలు ప్రారంభం కానున్నాయి. వాషింగ్టన్ మధ్యవర్తిత్వంతో జరుగుతున్న ఈ సమావేశం, ఈ ఏడాది ఫిబ్రవరిలో చర్చలు నిలిచిపోయిన తర్వాత తొలి అధికారిక త్రిసభ్య చర్చ కావడం విశేషం., కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన తర్వాత ఉద్రిక్తతలు మళ్లీ తలెత్తకుండా భద్రతను నిర్ధారించేలా రూపొందించడమే ఈ సమావేశ ప్రధాన ఉద్దేశమని అమెరికన్ ప్రతినిధి బృందానికి నాయకత్వం వహిస్తున్న యూఎస్ ప్రత్యేక రాయబారులు జారెడ్ కుష్నర్ , స్టీవ్ విట్కాఫ్ తెలిపారు.

NSD

TRUMP- IRAN NUCLEAR

ఖతార్, సౌదీ అరేబియా, యూఏఈ, బహ్రైయిన్, కువైట్ దేశాలు ఆపరేషన్ ఐరన్ గేట్ కింద ఇరాన్‌పై సంయుక్త దిగ్బంధనానికి మద్దతు తెలుపుతున్నాయని . అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెలిపారు. ఇరాన్ అణు ఆయుధాలు పొందకుండా నిరోధించడం అనేది ఎట్టి పరిస్థితుల్లోనూ చర్చలకు తావులేని విషయమని ట్రంప్ తన సోషల్ మీడియా వేదిక ట్రూత్ లో పేర్కొన్నారు . ఖతార్ ప్రధాని షేక్ మొహమ్మద్ బిన్ అబ్దుల్ రెహ్మాన్ అల్ థానీతో చర్చల అనంతరం, టెహ్రాన్‌పై ఒత్తిడిని కొనసాగించడానికి ప్రాంతీయ మిత్రదేశాలు మొగ్గు చూపుతున్నాయని ట్రంప్ తెలిపారు. అమెరికా బలగాలు అప్రమత్తంగా ఉన్నాయని, ఇరాన్‌పై తదుపరి సైనిక చర్య జరిగే అవకాశం చాలా తక్కువని తెలిపారు. ఇటీవల అమెరికా జరిపిన సైనిక దాడుల వల్ల ఇరాన్ తయారీ సామర్థ్యాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, దాదాపు 85 శాతం క్షీణించాయన్నారు. వాషింగ్టన్ , టెహ్రాన్ మధ్య ఖతార్ కీలక మధ్యవర్తిత్వ పాత్రను పోషిస్తూనే ఉంది.

NSD

IMD – WEATHER

అండమాన్ నికోబార్ దీవులు, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్ ప్రాంతాల్లో ఈరోజు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ వెల్లడించింది. రాగల రెండు రోజుల పాటు బీహార్, నాగాలాండ్, మణిపూర్, త్రిపుర, మిజోరం రాష్ట్రాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది .అలాగే, ఈరోజు ఆంధ్రప్రదేశ్ లో బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

NSD

FRANCE-IRAN CYBERATTACK

ఫ్రెంచ్ సైబర్ దాడి వెనుక ఇరాన్ IRGC హస్తం ఉందని ఆ దేశ విదేశాంగ మంత్రి జీన్-నోయెల్ బారోట్ ఆరోపించారు. బాధ్యులపై కఠినమైన యూరోపియన్ స్థాయి ఆంక్షలు విధించాలని ఫ్రాన్స్ డిమాండ్ చేస్తోంది. అక్టోబర్ 11 ,12 రాత్రి సమయంలో ఈ సైబర్ దాడి ఫ్రాన్స్ వ్యాప్తంగా దాదాపు

700 సూపర్‌మార్కెట్‌లను ప్రభావితం చేసిందని . దీనివల్ల భారీగా ఆహారం చెడిపోయిందని , కొన్ని రిఫ్రిజిరేషన్ యూనిట్లకు మంటలు కూడా అంటుకున్నాయని తెలిపారు..

NSD

MEN'S CRICKET

ఐదు మ్యాచ్‌ల వన్డే క్రికెట్ సిరీస్‌లో భాగంగా హామిల్టన్‌లో భారత్ ,న్యూజిలాండ్ జట్ల మధ్య జరగాల్సిన మూడో వన్డే వర్షం కారణంగా రద్దయ్యింది. వర్షం కారణంగా ఆలస్యమైన ఈ మ్యాచ్‌లో భారత్ టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. 40 ఓవర్ల మ్యాచ్ నిర్వహించడానికి ఏర్పాట్లు చేసినప్పటికీ, వర్షం కారణంగా అంపైర్లు మ్యాచ్‌ను రద్దు చేశారు. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో భారత్ 2-0 తేడాతో ఆధిక్యంలో కొనసాగుతోంది. మిగిలిన రెండు మ్యాచ్‌లు నవంబర్ 13, 15 తేదీల్లో టౌరాంగాలో జరగనున్నాయి.

NSD

TAPAN **DP-II** **10-11-2026**

INDIA-WORLD BANK

India’s water management initiatives have emerged as a model for developing countries. World Bank Global Director for Water, Saroj Kumar Jha, has described India’s progress as a remarkable success story. Speaking ahead of the 2026 United Nations Water Conference, Mr Jha praised initiatives such as the Jal Jeevan Mission, Namami Gange and Swachh Bharat Mission. He said the Jal Jeevan Mission had provided improved drinking water access to 800 million people in less than seven years. He also lauded efforts to clean the Ganga and strengthen the safety of nearly 900 dams. Mr Jha urged India to share its experiences globally at the conference, scheduled in Abu Dhabi from December 8 to 10.

<><><><>**GAURAV/PTI/1018 HRS**

SHUKLA **MP-II** **10.11.2026**

HAJ AGREEMENT

India and Saudi Arabia have signed the bilateral Haj agreement for 2027, under which 1 lakh 75 thousand 25 Indians will be allowed to undertake the annual pilgrimage. Union Minority Affairs Minister Kiren Rijiju, who is on an official visit to Saudi Arabia, held a bilateral meeting with Saudi Minister of Hajj and Umrah Tawfiq bin Fawzan Al Rabiah before signing the agreement in Jeddah. The Ministers reviewed the ongoing preparations for Haj-2027, discussed measures to strengthen bilateral coordination and logistical support, and reaffirmed their shared commitment to a safe, smooth and comfortable pilgrimage for Indian Haj pilgrims. Saudi Arabia sets annual Haj quotas for countries to regulate the number of pilgrims visiting Mecca, as space and facilities at the holy sites are limited.

BIMAL/PTI/0710

SHUKLA: ABHISHEK MP-I

10.11.2026

GANGOTRI DHAM

The portals of Gangotri Dham, located in Uttarkashi district of Uttarakhand, will be closed for the winter season today at 12:05 PM, on the occasion of the Annakoot festival. After the closure, the ceremonial palanquin of Goddess Ganga will proceed towards Mukhba amid the presence of devotees and the tunes of the Army band.

District Magistrate Prashant Arya said that all arrangements for the closure ceremony have been completed.

Byte- Prashant Arya, District Magistrate

Meanwhile, Satish Semwal, Convenor of the Panch Mandir Committee, said that after an overnight halt at the Markandeya Annapurna Temple, the ceremonial palanquin of Goddess Ganga will reach her winter abode at Mukhba on Bhai Dooj. Devotees will be able to offer prayers to Goddess Ganga at Mukhba for the next six months.

Byte- Satish Semwal, Convenor

The portals of Kedarnath and Yamunotri shrines will be closed tomorrow on the occasion of Bhai Dooj, while Badrinath Dham will close on November 16.

SAKSHI SINGH/DEHRADUN/MAIL/0722

SHUKLA: ABHISHEK MP-I

10.11.2026

WB- ZERO TOLERANCE

West Bengal Chief Minister Suvendu Adhikari has reiterated that his government will adopt a zero-tolerance policy towards rape, murder and other crimes against women and children. He said the police have been given a free hand to take strict action against offenders, without waiting for permission from their superiors.

The Chief Minister was speaking after a man accused of raping and murdering a 12-year-old girl was killed in an exchange of fire with police near Raiganj in Uttar Dinajpur district near the Bengal-Bihar border while a police team was attempting to arrest him.

Reacting to the incident, Mr Adhikari said there would be no compromise in dealing with crimes against women. He maintained that police personnel were entitled to retaliate in self-defence when attacked.

Meanwhile, the police action has triggered a political controversy, with the opposition questioning the circumstances of the encounter and stressing the need for due process of law.

SANDIPON DASGUPTA/KOLKATA/ MAIL 0802

TAPAN DP-II 10-11-2026

SHUKLA MP-I

10.11.2026

PM-GOVARDHAN PUJA

Prime Minister Narendra Modi has greeted citizens on the occasion of Govardhan Puja today. In a social media post, Mr Modi prayed that the sacred festival infuses new energy and enthusiasm into everyone's lives. The Prime Minister also wished greater happiness, good fortune, and prosperity for all.

RISHU/0754

TAPAN DP-I

10.11.2026

VP-GOVARDHAN PUJA

Vice-President C P Radhakrishnan has greeted everyone on the occasion of Govardhan Puja. In a social media post, the Vice-President

prayed that Lord Krishna bless every home with happiness, peace, prosperity and positivity. Mr Radhakrishnan wished that the festival strengthen the values of devotion, gratitude and togetherness.

<><>RISHU/1013 HRS

TAPAN DP-I 10.11.2026

VP PM-GUJARATI NEW YEAR

Vice-President CP Radhakrishnan and Prime Minister Narendra Modi today extended greetings on the occasion of Gujarati New Year. **The Vice-President expressed hope that this New Year brings happiness, good health, peace and prosperity to every home. Mr Radhakrishnan wished that the new year usher in new hopes, fresh beginnings and renewed aspirations for all.**

Meanwhile, in a social media post, Prime Minister Narendra Modi has expressed hope that this fresh start brings new hopes of happiness, peace, prosperity, and well-being into everyone's lives. Mr Modi also prayed that everyone's life remains filled with excellent health, enthusiasm, and zeal.

<><>RISHU/ANKIT/1027 HRS

TAPAN DP-II 10-11-2026

FRANCE-IRAN CYBERATTACK

French Foreign Minister Jean-Noel Barrot has blaimed that the cyber attacks last month were carried out by Iran's Islamic Revolutionary Guard Corps, IRGC. Mr. Barrot described the incident as unprecedented in scale and aggression. He announced that France would push for European-level sanctions against those responsible. The cyberattack, launched during the night of October 11th and 12th, affected around 700 supermarkets across France. It resulted in the spoilage of large quantities of food and even caused some refrigeration units to catch fire. Similar incidents were reported last week, including an attempted attack on blood bank cooling systems. Security

breaches have also been reported in other European countries and the United States. However, authorities have not established whether these incidents are connected.

<><><><>**GAURAV/NET/1053 HRS**

TAPAN DP-II 10-11-2026

TRUMP- IRAN NUCLEAR

US President Donald Trump has said that key Gulf nations, including Qatar, Saudi Arabia, the UAE, Bahrain and Kuwait, support a joint land and sea blockade against Iran under Operation Iron Gate. In a statement on his social media platform, Truth Social, Trump reiterated that preventing Iran from acquiring nuclear weapons remains non-negotiable. Following talks with Qatari Prime Minister Sheikh Mohammed bin Abdulrahman Al Thani, Trump said regional allies favour maintaining pressure on Tehran. He also said American forces remain on high alert but described further military action against Iran as highly unlikely, citing positive momentum towards ending the conflict. Trump claimed that recent US military strikes had severely damaged Iran's manufacturing capabilities, reducing them by about 85 per cent. He indicated that a strong agreement addressing Iran's nuclear programme and the Strait of Hormuz could pave the way for ending hostilities. Qatar continues to play a key mediating role between Washington and Tehran.

<><><><>**GAURAV/ANI/1044 HRS**

TAPAN DP-I 10.11.2026

NADDA-IMMUNIZATION DAY

On World Immunization Day today, Union Health Minister Jagat Prakash Nadda renewed the country’s commitment to protecting every child and pregnant women through timely and complete immunisation. In a social media post, the Minister said that India’s achievements in eliminating polio and maternal and neonatal tetanus reflects the impact of sustained immunisation efforts. Mr Nadda highlighted initiatives like the Universal Immunization Programme, U-WIN digital platform and Mission Indradhanush campaign and said these are expanding access to life-saving vaccines. He reiterated that every dose counts and added that no child or pregnant women should be left unprotected.

<><>RISHU/1047 HRS

TAPAN **DP-II** **10-11-2026**

DAY CRICKET

The third One-Day International between India and New Zealand was abandoned due to rain at Seddon Park today. India had won the toss and elected to bowl in the rain-affected match. The umpires called off the game as persistent showers prevented play, despite preparations for a 40-over contest. India continue to lead the five-match series 2-nil. The remaining two matches will be played in Tauranga on November 13 and 15. Shubman Gill and KL Rahul will join India's Test squad in Wellington. Shreyas Iyer will lead the side in the final two ODIs. Ruturaj Gaikwad and Ishan Kishan are expected to feature in the playing eleven.

<><><>GAURAV/PTI/1206 HRS